సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 22 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 29.04.2025



అందరితో ఆప్యాయంగా పలకరించే మనిషి.. గులాబీ కండువాతో నాయకుడిగా కనిపించే రూపం.. అందరి తలలో నాలుకలా మెదిలే తత్వం.. ఒక్కసారిగా విగతజీవిగా కనిపించడం జనగామలోని ధర్మకంచలో అంతులేని విషాదాన్ని నింపింది. ధర్మకంచకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పానుగంటి ప్రవీణ్ (41) ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## నింగికెగిసిన గులాబీ కెరటం

- బీఆర్ఎస్ కార్యకర్త ప్రవీణ్ ఆత్మహత్య
- రజతోత్సవ సభలో హంగామా.. ఆ రాత్రే ఆత్మహత్య..
- గులాబీ గుడ్డతో ఉరి వేసుకుని బలవన్మరణం
- జనగామలోని ధర్మకంచలో విషాదఛాయలు
- నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లా

2 లో



4 లో

## ప్రజావాణిలో వినతుల వెల్లువ



## భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

- దేవరుప్పుల అవగాహన సదస్సులో కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# నింగికెగిసిన గులాబీ కెరటం



## బీఆర్ఎస్ కార్యకర్త ప్రవీణ్ ఆత్మహత్య

- రజతోత్సవ సభలో హంగామా.. ఆ రాత్రే ఆత్మహత్య..
- గులాబీ గుడ్డతో ఉరి వేసుకుని బలవన్మరణం
- జనగామలోని ధర్మకంచలో విషాదఛాయలు

**జనగామ, మన చౌరాస్తా :**

అందరితో ఆప్యాయంగా పలకరించే మనిషి.. గులాబీ కండువాతో నాయకుడిగా కనిపించే రూపం.. అందరి తలలో నాలుకలా మెదిలే తత్వం.. ఒక్కసారిగా విగతజీవిగా కనిపించడం జనగామలోని ధర్మకంచలో అంతులేని విషాదాన్ని నింపింది. ధర్మకంచకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పానుగంటి ప్రవీణ్ (41) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ దుర్ఘటనకు కొన్ని గంటల ముందే అందరితో సరదాగా గడిపిన ఆయన తెల్లారేసరికి ఊపిరి వదలడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఎల్కతుర్తితో ఈ నెల 27న ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ధర్మకంచ నుంచి కార్యకర్తలను తరలించడంలో బిజీబిజీగా గడిపిన ఆయన సభ ముగిసి ఇంటికొచ్చాక బలవన్మరణానికి పాల్పడడం వెనుక కారణం ఏంటనే అనుమానం అందరి మదిని తొలుస్తోన్న ప్రశ్నం. ఓ శుభకార్యం నిమిత్తం హైదరాబాద్‌కు కుటుంబంతో సహా వెళ్లిన ప్రవీణ్ రజతోత్సవ సభ కోసం రెండు రోజుల ముందే జనగామకు వచ్చినట్లు సమాచారం. సభకు ముందు రోజు నుంచే ఆయన జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమయ్యారు. అందరినీ పలుకరిస్తూ సహజంగానే కనిపించారు. ధర్మకంచలోని కార్యకర్తలతో



కలిసి వరంగల్ సభకు తరలివెళ్లారు. సభలోనూ ప్రవీణ్ చురుకుగా పాల్గొన్నారు. ఆదివారం సభ ముగిసిన అనంతరం రాత్రి 11 గంటల వరకు ఆయన ఇంటికి చేరుకున్నారు. పలువురితో కలిసి రాత్రి 12 గంటల వరకు మద్యం సేవించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఆ తరువాత ఇంట్లోకి వెళ్లిన ప్రవీణ్.. ఉదయం చూసేసరికి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని కనిపించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అందరితో కలివిడిగా ఉండే ప్రవీణ్ ఆత్మహత్యకు పాల్పడడంతో ధర్మకంచతో పాటు జనగామలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి వచ్చారు. వారి సమక్షంలో పోలీసులు మృతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టం కోసం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. క్రైస్తవ ఆచారం ప్రకారం మంగళవారం అంత్యక్రియలు జరుగనున్నాయి.



### ఏమై ఉంటుంది..?

అన్నా.. మామా.. తమ్ముడూ అంటూ నిత్యం వాడకట్టులో అందరినీ పలుకరించే ప్రవీణ్ ఇక లేడనే విషయాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో క్రీయాశీలక కార్యకర్తగా పనిచేస్తూ నిత్యం సమాజహితం కోసం సేవా కార్యక్రమాలు చేసే ప్రవీణ్ స్వతహాగా ఎంతో ధైర్యశాలిగా ఉంటాడని అంతా అనుకుంటున్నాయి. అలాంటి ఆయన ఆత్మహత్యకు పాల్పడడం అంటే ఏదో బలమైన కారణం ఉండే ఉంటుందని భావిస్తున్నారు. అవి కుటుంబ సమస్యలా..? లేక రాజకీయ పరంగా ఏమైనా ఒత్తిడిలు ఉన్నాయా..? అనే సందేహాలు వినిస్తున్నాయి.

## ప్రవీణ్ కుటుంబానికి పల్లా పరామర్శ

జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు పానుగంటి ప్రవీణ్ ఉరి వేసుకొని మృతి చెందిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.



### ఫోన్‌లో ఏముంది..?

ప్రవీణ్ ఆత్మహత్య సమాచారం అందుకున్న సీఐ దామోదర్‌రెడ్డి తన సిబ్బందితో ఘటనన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగించారు. అయితే ఘటన స్థలంలో లభించిన ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రవీణ్ ఆత్మహత్యకు గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రవీణ్ ఆదివారం రాత్రి ఎవరితో ఉన్నాడు.. ఎవరెవరితో మాట్లాడాడు.. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రవీణ్ ఫోన్ కీలకం కానుంది. అందులో ఏమైనా మరణ వాగ్మూలం ఉందా..? ఆయనను ఎవరైనా బదిరింపులకు గురిచేశారా..? అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.



# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

- పక్కాగా రికార్డుల నిర్వహణ
- పారదర్శకంగా భూముల వివరాలు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జనగామ కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రైతుల సందేహాలను, సమస్యల గురించి మాట్లాడి నివృత్తి చేశారు. అనంతరం భూమి భారతి చట్టం గురించి కలెక్టర్ వివరిస్తూ ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో అనంతరం మేలో అన్ని రెవెన్యూ గ్రామాలలో, భూ సమస్యలపై ప్రజల నుండి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూ భారతి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అనంతరం మండలంలోని సీతా రాంపురం, సింగరాజుపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు జరగాలని, ఆ వెంటనే ఒపీఎంఎస్ లో అట్టి వివరాలను నమోదు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమం లో మండల తహసీల్దార్ అండాలు, సివిల్ సప్లై డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అ'పూర్వం'.. అమోఘం..

**జనగామ, మన చౌరాస్తా :** ఇరవై ఏళ్ల క్రితం బడిలో చదువుకున్న మిత్రులంతా ఆత్మీయ సమ్మేళనం పేరుతో మళ్లీ కలుసుకున్నారు. రెండు దశాబ్దాల అనంతరం ఒకరినొకరు చూసుకుని మురిసిపోయారు. తాము చదువుకున్న పాఠశాలకు చేరుకుని అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. వారు చదువుకున్న తరగతి గదులు, ఆటలు ఆడిన మైదానాన్ని చూసి పులకించిపోయారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలో గల జడ్పీఎస్ఎస్ పాఠశాల 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాటి జ్ఞాపకాల నీడలో సందడి చేశారు. ఒకరినొకరు మరోసారి పరిచయం చేసుకున్నారు. ఒకరి బాగోగులు మరొకరు తెలుసుకున్నారు. ముందుగా పాఠశాలకు చేరుకుని స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగారు. చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఉద్వేగానికి లోనయ్యారు. నాడు చదువుకున్న తరగతి గదిలో కూర్చుని కాసేపు అల్లరి చేశారు. అనంతరం జనగామ శివారులోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చదువు అనంతరం ఇప్పటివరకు సాగిన తమ జీవిత జర్నీని విద్యార్థులు పంచుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులైన సుధాకర్, ఉప్పలయ్య (సైన్స్), గోపాలకృష్ణ, ఉప్పలయ్య (సోషల్), శోభ, సంతోష్‌లను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. రెండు దశాబ్దాల అనంతరం అపూర్వ సమ్మేళనం నిర్వహించడంపై ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.



## బీసీలు రోడ్లపై.. వెలుమలు వేదిక పైనా?

- దొరతనాన్ని ప్రదర్శించిన రజతోత్సవ సభ
- బీఆర్ఎస్‌లో దొరలకే ప్రాధాన్యం
- బీజేపీ నేత, రిటైర్డ్ కర్నల్ మాచర్ల భిక్షపతి

**జనగామ, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రజతోత్సవ సభలో మరోసారి దొరతనం తేటతెల్లమైందని బీజేపీ నేత, రిటైర్డ్ కర్నల్ మాచర్ల భిక్షపతి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన రజతోత్సవ సభ కోసం కొన్ని రోజులుగా గ్రౌండ్ వర్క్ చేశారని, అందులో బీసీ నేతలే ఉన్నారని అన్నారు. బీసీలంతా గ్రౌండ్‌లో ఉంటే దొరలు మాత్రం వేదికపై ఉన్నారని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ బీసీలకు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు. రజతోత్సవ సభను చూస్తే ఓ విషయంలో తనకు ఆశ్చర్యమేసిందన్నారు. జన సమీకరణ కోసం బీసీలు ఎంతో కష్టపడితే.. సభలో వేదికపై వెలుమలు, రెడ్లే కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆది నుంచి ఆ పార్టీలో దొరలకే ప్రాధాన్యం ఉందని, గత ప్రభుత్వంలోనూ వారికే పదువులు కట్టబెట్టారన్నారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ వైఖరిలో మార్పు రాలేదని, మళ్లీ బీసీలకు పావులుగా వాడుకుంటూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని బీసీ సమాజం గుర్తించాలని భిక్షపతి పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ సంఘం ఆధ్వర్యంలో కొవ్వత్తి ర్యాలీ

బచ్చనపేట, మన చౌరస్తా : ఉగ్రవాదులను కేంద్రం ఏరిపారేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురవెల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కాళ్ళ ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ గొల్లపల్లి బాబు గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలోని బచ్చన్నపేటలో సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సాధులు శ్రీకాంత్ పిలుపు మేరకు బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గంలో పర్యాటకులను అతి కిరాతకంగా ఉగ్రవాదులు హతమార్చడం హేమమైన చర్య అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు అన్నారు. కేంద్రం వెంటనే ఉగ్రవాదాన్ని అణచివేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ముక్క నాగయ్య, అల్వాల దయాకర్, సోమయ్య, మహేందర్, దేవయ్య, కిష్టయ్య, ఎల్లమ్మ, మాధురి, బుజ్జి, మహేష్, నరసమ్మ, రమేష్, పరుశరాములు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరం పరిష్కరించాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవో వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన వారి నుండి వివరాలను తెలుసుకొని.. తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన బి.లత అనే మహిళ వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంది. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన ఆలేటి ఎల్లమ్మ అనే మహిళ తన వ్యవసాయ భూమి కి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరింది. రఘునాథపల్లికి చెందిన అంబిక తాను ఒంటరి మహిళా అని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకుంది. జనగామ పట్టణంలోని కుర్మా వాడకి చెందిన పర్మ సాయి అనే దివ్యంగుడు తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని అలాగే, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వినతి సమర్పించాడు. బచ్చన్నపేట మండలం దబ్బాగుంట పల్లికి చెందిన కె.నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్య లు తీసుకోవాలని కోరాడు. జనగామ మండలం చౌడరానికి చెందిన ముక్క కుమారస్వామి అనే వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరాడు. మొత్తంగా గ్రీవెన్స్ కి వివిధ సమస్యలపై 58 దరఖాస్తులు వచ్చాయని అధికారుల వివరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సూర్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చేర్యాల, మన చౌరాస్తా : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పాఠశాలల ఉపాధ్యాయులు ఉప్పల ప్రభాకర్, మెడిచేల్మి అయోధ్య తెలిపారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆకునూరు గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో అన్ని వార్డులలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉన్నత విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు ఉచిత సౌకర్యాలతోపాటు టెక్నాలజీతో బోధన చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలకు వెళ్లి తల్లిదండ్రులు కష్టపడి సంపాందించిన డబ్బులను వృధా చేయవద్దన్నారు. విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని సర్కారు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, బూరుగు సత్యనారాయణ, రాధబాయ్, కృష్ణమూర్తి, దాసరి సమ్మయ్య, ప్రేమ్ కుమార్, రాజయ్య, నరేష్, సరోజినీదేవి, భవాని, ఏపీపీసీ చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.




## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను

# మంజూరు చేయాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకట మావో...

**చేర్యాల, మన చౌరాస్తా:** గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు మంజూరి చేయాలని ఇందులో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా జరగాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున ముస్త్యాల గ్రామంలో 30 మంది లబ్ధిదారుల లిస్టును ఇందులోని పేర్లను ఎంక్వయిరీ నిర్వహించుటకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి ఆర్ ఏ ఈ శివకుమార్ ముస్త్యాల గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శివ కుమార్ మరియు ఎంపీడీవో కి మెమోరండాన్ని అందించడం జరిగింది. ఆనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని నిజమైన లబ్ధిదారులైన పేదలను విస్మరించి 30 మంది పేర్ల లిస్టును తయారు చేశారని దీన్ని వెరిఫికేషన్ చేసి అర్హత లేని వారిని తొలగిస్తామని తొలగించిన దాంట్లో అర్హత కలిగిన పేర్లను చేర్చే ఆప్షన్ మాకు లేదని అధికారులు అంటున్నారని ఈ విధానం సరి అయినది కాదని గ్రామంలో వాస్తవంగా ఇల్లులేని నిజమైన పేదలను గ్రామసభ ద్వారా గుర్తించి వారికే ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు కుమ్మక్కై అవకతవకలకు పాల్పడితే గత 12 సంవత్సరాల నుండి ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో నివసిస్తూ పూరి గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిజమైన లబ్ధిదారుల ను ఏకం చేసి నిజమైన లబ్ధిదారులకు చెందే విధంగా పోరాడుతామని హెచ్చరించారు. దారిద్ర రేఖకు దిగువ నుండి పేదరికాన్ని అనుభవిస్తూ ఎలాంటి ఆస్తులు లేని పేదలందరూ ఏకం కావాలని మన హక్కుల సాధన కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు పొందే దానికోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో పార్టీలకతీతంగా పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్, గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, కార్యకర్తలు కొంగరి కృష్ణమూర్తి, చింతకింది డానియల్ ,యాదారం బ్రహ్మయ్య, నీరటి గాంధీ, తరిగొప్పుల సహదేవులు, తరిగొప్పుల మల్లయ్య, గోగురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# మహిళా చట్టాలపై అవగాహన

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం రోజున హుస్నాబాద్ షీ టీమ్ బృందం మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశాల గురించి



ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మహిళలకు భద్రత కల్పించడమే మా ముఖ్యమైన విధి అని, గంజాయి ఇతర డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలను ఎవరైనా వేధించిన మరియు అవహేళనగా మాట్లాడితే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ నెంబర్ 8712667434 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీ టీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుల్ స్వప్న ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.